క్లుప్తంగా

నేడు స్పాట్ అడ్మిషన్లు

పలిమెల: మండలంలోని పలిమెల కేజీబీవీలో ఇంటర్‌లోని సీఈసీ, ఎంపీహెచ్ డబ్ల్యూ కోర్సుల్లో, ఆరో తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేసేందుకు నేడు (మంగళ వారం) స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.మహేశ్వరీ సోమ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు సర్టిఫికేట్స్‌తో స్పాట్ అడ్మి షన్‌కు హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 90107 34140 నం బర్‌లో సంప్రదించాలని కోరారు.

జిల్లా కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గంతో నాయకులు

కాటారం: రాష్ట్ర రికగ్నైజ్‌డ్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్(ట్రస్మా) జిల్లా కార్యవ ర్గాన్ని సోమవారం మండల కేంద్రంలోని వివే కానంద హైస్కూల్‌లో రాష్ట్ర అధ్యక్షుడు శివ రాత్రి యాదగిరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వీరమనేని సం పత్‌రావు, ప్రధాన కార్యదర్శిగా జనగామ కార్తీక్‌రావు, ఉపాధ్యక్షుడిగా బోడేటి మంజుల రెడ్డి, సహాయ కార్యదర్శిగా కుడుదుల రాజు, కోశాధికారిగా జాటోత్ నవీన్‌కుమార్ ఎన్నిక య్యారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర ఎక్స్‌క్యూటీవ్ సెక్రటరీ నడిపెల్లి వెంకటేశ్వర రావు, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఆడెపు శ్యాం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డానియల్ రాజు, ముక్కెర రవీందర్, బిల్ల రవి, కోరం సంజీవ రెడ్డి, అబ్బు కేశవరెడ్డి పాల్గొన్నారు.

నియామకం



శశిధర్‌రావు

కాటారం: ప్రైవేట్ పాఠశాలల యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా మల్హర్ మండలం బ్రిలియంట్ పాఠశాల కరస్పాండెంట్ శశిధర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు కొట్టె శ్రీశై లం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లకు శశిధర్‌రావు కృ తజ్ఞతలు తెలిపారు. త్వరలో జిల్లా పూర్తి స్థాయి కమిటీని నియమిస్తామని, పాఠశాలల యజమాన్యాల సమస్యలను పరిష్కరించడా నికి కృషి చేస్తానని తెలిపారు.

మండల కమిటీ..

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో జిల్లా పరిషత్ పాఠశాలల స్కావెంజర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు యనమల్ల ప్రవీణ్‌కుమార్ ఆధ్వ ర్యంలో సోమవారం మండల కమిటీని ఎన్ను కున్నారు. అధ్యక్షురాలిగా రాసకొండ ఎలేం ద్ర, ఉపాధ్యక్షులుగా బానోతు జమునా, బీర్ల దుర్గ, ప్రధాన కార్యదర్శిగా బట్టు సునీతను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి, సుల్తానా, జమునా, శ్రీదేవి, రమాదేవి పాల్గొన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

- రైతుల సంక్షేమ పథకాల అనుసంధానం
- అవగాహన కల్పిస్తున్న అధికారులు



టేకుమట్లలో ఫార్మర్ రిజిస్ట్రీపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

టేకుమట్ల: వ్యవసాయ రంగంలో అన్నదాతల సం క్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథ కాలను అమలు చేస్తున్నాయి. ఈ పథకాలను అర్హు లకు మాత్రమే అందించి అనర్హులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వాలు జాగ్రత్తలు తీసుకుంటు న్నాయి. దీనిలో భాగంగానే లబ్ధిదారులకు మేలు జరిగేలా వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరిం చేందుకు రైతులకు ఆధార్ కార్డు తరహాలో 11 అం కెలతో కూడిన ఒక విశిష్ట గుర్తింపు సంఖ్య(యూనిక్ ఐడీ)ని కేంద్ర ప్రభుత్వం జారీ చేస్తుంది. ఈ గుర్తిం పు సంఖ్య ఇచ్చే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. తాజాగా అగ్రిస్టాక్ తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీ పేరిట తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుంది. సొంత భూమి గల రైతులకు కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు, రాయితీలు పొందాలంటే తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేపించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

అవగాహన సదస్సులు

మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లోని రైతులు సాగు చేస్తున్న భూమి 18242 ఎకరాలు కాగా పట్టాదారు పాసు పుస్తకం కలిగిన రైతులు 10949 ఉన్నారు. ఇప్పటి వరకు 4597 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకున్నారు. మిగిలిన 6352 మం ది రైతులు చేసుకోవాల్సి ఉంది. మండల కేంద్రం తో పాటు, అయా క్లస్టర్ల వారీగా రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన సదస్సు లు నిర్వహిస్తున్నారు. నేరుగా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదిస్తే వెంటనే ఫార్మర్ రిజిస్ట్రీని చేస్తారని తెలుపుతున్నారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకునేందుకు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌తో పాటు, ఆధార్ నంబర్‌కు లింక్ చేసిన సెల్ ఫోన్‌నంబర్ తీసుకొని రావాలని సూచిస్తున్నారు.

వివరాల నమోదు

యూనిక్ ఐడీ కోసం రైతు పేరు, ఆధార్ నంబర్, పట్టాదారు పాసు పుస్తకం వివరాలు, భూమి రకం, సాగు చేస్తున్న పంటల సమాచారాన్ని నమోదు చేస్తారు. రైతులు చెప్పిన వివరాలను మండల వ్యవ సాయశాఖ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారు లు రైతుల సమక్షంలోనే ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తారు. అనంతరం మొబైల్ నంబర్‌కు ఓటీపీ రాగా వ్యవసాయ అధికారులకు తెలియజేస్తే ప్రక్రియ పూర్తి చేసి 11 అంకెల ప్రత్యేక గుర్తింపు సం ఖ్యను కేటాయిస్తారు. కాగా ఫార్మర్ రిజిస్ట్రీతో ఏ రక మైన చట్టబద్ధత యాజమాన్య హక్కును కల్పిం చదు. కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకుని ఫార్మర్ ఐడీని కేటాయిస్తారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన పథకాలైన రైతు భరోసా, రుణమా ఫీ వంటి పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీతో సంబంధం లేదని అధికారులు తెలపుతున్నారు.

కేంద్ర పథకాలకు అర్హులు



పట్టాదారు పాసు పుస్తకం కలిగిన రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి. ఇప్పటికే మండలంలో అవగాహన కార్యక్రమాలను చేపడుతూ రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ ఐడీని కేటాయిస్తు న్నాం. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అందించే పథకాలకు రైతులు అర్హులను చేసేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ ఉపయోగపడుతుంది. రైతులు నేరు గా రైతు వేదికల్లో అయా క్లస్టర్ల ఏఈఓల వద్ద ఫార్మర్ రిజిస్ట్రీ చేపిం చుకోవాలి. ఫార్మర్ రిజిస్ట్రీ చేపించు కుంటేనే కేంద్ర ప్రభుత్వ పథకాలకు అర్హులు.

- కల్యాణి, మండల వ్యవసాయ శాఖ అధికారి, టేకుమట్ల

ఎమ్మెల్యే వ్యాఖ్యలపై జర్నలిస్టుల నిరసన



భూపాలపల్లి: అంబేడ్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేస్తున్న జర్నలిస్టులు

భూపాలపల్లి: జర్నలిస్టులను ఉద్దేశించి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఇబ్బందికర వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని ప్రింట్ అం డ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నియోజకవర్గా నికి మంత్రుల రాక సందర్భంగా ఆదివారం కాంగ్రె స్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే విలేకరుల సమా వేశం ఏర్పాటు చేశారు. కాగా సమావేశానికి ముం దు జర్నలిస్టులతో ఇబ్బందికరంగా, చులకన భావంతో మాట్లాడారు. దీంతో కాకతీయ ప్రెస్‌క్లబ్ జర్నలిస్టులు సోమవారం నల్లబ్యాడ్జిలు ధరించి ప్రెస్‌క్లబ్ నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ రాస్తారోకో చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. మంత్రుల కార్యక్రమాలకు సైతం వెళ్లలేదు. ఈ నిరసన కార్యక్రమంలో కాకతీయ ప్రెస్‌క్లబ్ జర్నలిస్టులు సుమారు 60 మంది పాల్గొ న్నారు. జర్నలిస్టుల నిరసనకు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్, నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎస్‌పీకే సాగర్ సం ఘీభావం తెలిపారు.

రేగొండలో..



రేగొండ: నల్లబ్యాడ్జిలతో నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు

రేగొండ: జర్నలిస్టులపై ఎమ్మెల్యే గండ్ర సత్యనాన రాయణరావు చేసిన అనుచిత వ్యాఖ్యాలకు నిరసన గా మండలంలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జిలు ధరిం చి నిరసన తెలిపారు. కొత్తపల్లిగోరి మండల కేం ద్రంలో నిర్వహించిన సభకు నల్ల బ్యాడ్జిలతోనే హాజరయ్యారు. జర్నలిస్టు సంఘం నాయకులు కోటిలింగం, తిరుపతిరెడ్డి, తిరుపతి, సోమయ్య, కమలాకర్, శ్రీధర్, సమ్మయ్య, రమేష్, శంకర్, ఆనంద్, సురేష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

క్షమాపణ చెప్పాలి

కాళేశ్వరం: భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే క్షమాపణ చెప్పాలని టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా నాయ కుడు వేల్పుల వెంకటేష్ సోమవారం ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసు కోవాలని కోరారు.

షార్ట్ సర్క్యూట్‌తో ద్విచక్రవాహనం దగ్ధం



దగ్ధమైన ద్విచక్రవాహనం, సైకిళ్లు

ములుగు రూరల్: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ద్విచ క్రవాహనం దగ్ధమైన సంఘటన జిల్లా కేంద్రంలో సోమవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. బాధితుడు మహ్మద్ అప్సర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కూలర్‌లో ఒక్కసారిగా మం టలు వచ్చాయి. కూలర్ అంటుకుని మంటలు వ్యాపించి కిటికి అంటుకుంది. ఈ క్రమంలో కిటికి పక్కన పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనం, పిల్లల సైకిళ్లు సైతం దగ్ధమయ్యాయి. డయల్ 100కి కాల్ చేసి సమాచారం అందించగా విద్యుత్ సరఫరా నిలిపివేసి మంటలను అదుపు చేశారు. ప్రమాదం లో రూ.2.50లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని ప్రభు త్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న నరేష్

మల్హర్: దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రం తాడిచర్లలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25న జిల్లా కేంద్రానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థపాక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ రానున్నట్లు తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జల్లారపు రాజేంద్రప్రసాద్, మీసాల లక్ష్మయ్య, ఇందారపు సుమన్, రేపాల లింగ య్య, కేసారపు రమేష్, రేపాల శరత్, సత్తయ్య, శంకరయ్య, శశిధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న మహిళలు

మొగుళ్లపల్లి: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని సాంబశివ దేవాలయంలో సోమవారం మండలంలోని ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోరిం టాకు సంబురాలను చేసుకున్నారు. మండల ఆర్య వైశ్య అధ్యక్షురాలు బజ్జూరి భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షు లు షాలిని, కోశాధికారి మంజుశ్రీ, ఆర్యవైశ్య మహి ళలు తదితరులు పాల్గొన్నారు.

ఖర్గే జన్మదిన వేడుకలు



స్వీట్లు తినిపించుకుంటున్న నాయకులు

టేకుమట్ల: ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో మం డల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు తినిపిం చుకున్నారు. ఈ కార్యక్రమంలో వైనాల రవీం దర్, కత్తి సంపత్, దొంతుల శ్రీనివాస్, వంగ నరే ష్, నాంపెల్లి వీరేశం, శాస్త్రాల కిరణ్, బండ శ్రీకాం త్, పొన్నం సాంబయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



వెంకటాపురం(ఎం): పరామర్శిస్తున్న నాయకులు

వెంకటాపురం(ఎం): మండలంలోని జవహర్‌నగ ర్‌కు చెందిన దాసరి మొగిలి ఇటీవల అనారోగ్యం లో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని బీజేపీ నాయకులతో కలిసి జిల్లా అధ్యక్షుడు సిరికొం డ బలరాం సోమవారం పరామర్శించారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భూక్య జవహర్‌లాల్, నాయకులు జినుకల కృష్ణాకర్, గంగుల రాజ్‌కుమా ర్, శ్రీధర్‌రెడ్డి, గిరిబాబు తదితరులు ఉన్నారు.



ములుగు రూరల్: కొత్తూరులో..

ములుగు రూరల్: మండల పరిధిలోని కొత్తూరుకు చెందిన సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వీరంనేని రవీందర్ సోమ వారం పరామర్శించి రూ.పది వేల ఆర్థిక సాయం అందజేశారు. నాయకులు మేడ పెద్ద సమ్మిరెడ్డి, చిన్న సమ్మిరెడ్డి, గట్టి మల్లయ్య, తవిటి కన్నయ్య, తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న మిత్రులు

చిట్యాల: మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన జిల్లెల కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో మృతుడితో కలిసి మొగుళ్లపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో కలిసి చదువు కున్న చిన్ననాటి మిత్రులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ.25,000ల ఆర్థిక సాయం అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిత్రులు బండారి సదయ్య, కంటి రమేష్, వెల్దండి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మట్టిలోనే ఓపెన్ జిమ్ పరికరాలు



మట్టిలో అమర్చిన జిమ్ పరికరాల వద్ద జిమ్ చేస్తున్న సభ్యులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలు మట్టిలోనే అమర్చడంతో తుప్పుపట్టి పోతున్నాయని స్థానిక వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, ఎల్లయ్య, ప్రభాకర్, వెంకన్న, ప్రవీణ్, మల్లయ్య తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ.. ఓపెన్ జిమ్‌కు ప్లాట్ఫారం లేకపోవడంతో వ్యాయామం చేయడానికి ఇబ్బంది అవుతుందని తెలిపారు. కింద పూర్తిగా గట్టి మట్టి ఉండడంతో వర్షాకాలంలో జిమ్ చేయడానికి అసౌకర్యంగా ఉం దని తెలిపారు. అదేవిధంగా ఇక్కడ ఏర్పాటు చేసిన పరికరాలకు ఒక వైపు వంగిపోతున్నాయని తెలిపారు. ప్లాట్ఫారంతో పాటు షెడ్డు ఏర్పాటు చేసే విధంగా అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని కోరుతున్నారు.

సర్కారు బడిపై ఆసక్తి



పస్రా పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్‌లో విద్యార్థులు



చల్వాయిలో డిజిటల్ బోర్డుపై బోధిస్తున్న ఉపాధ్యాయుడు

- 'బడిబాట'లో అధిక సంఖ్యలో చేరిన విద్యార్థులు
- మెరుగైన సౌకర్యాలు.. ఉత్తమ బోధన

గోవిందరావుపేట : మండలంలో 48 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 2,607 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవే ట్‌కు దీటుగా విద్యాబోధన, కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌తో పాటు డిజిటల్ తరగతులు నిర్వహిస్తు న్నట్లు ఉపాధ్యాయులు ప్రచారం నిర్వహించారు. పేద విద్యార్థులకు ఉ పకార వేతనాలు, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్ డ్రెస్, మధ్యాహ్న భోజనం, బాలికలకు మార్షల్ ఆర్ట్స్‌పై ప్రత్యేక తరగతులు వంటి అనేక రకాలైన సౌకర్యా లు కల్పిస్తున్నారు. ఈ ఏ డాది మండల వ్యాప్తంగా మొత్తం 343 కొత్త అడ్మిష న్లు వచ్చాయి. ఇందులో ఒకటో తరగతిలో 82 మంది, రెండో తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రై వేట్ నుంచి ప్రభుత్వ బడు ల్లోకి 36 మంది, ప్రాథమి క, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో 225 మంది చేరారు. ఒకప్పుడు ప్రైవేట్‌పై ఆధారపడిన తల్లిదండ్రులు కూడా ఇప్పుడు ధైర్యంగా తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాల ల్లో చేర్పించడం ప్రభుత్వ విద్యపై ప్రజల్లో నమ్మ కాన్ని మళ్లీ పెంచేలా చేసింది.

మెరుగైన విద్య, సౌకర్యాలు



గోవిందరావుపేటలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు, ఉత్తమ బోధన అందిస్తుండడంతో మండలంలోని అన్ని పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగాయి. బడిబాటలో భాగంగా ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరుగుతూ బడీడు, డ్రాపౌట్ పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యంతో అడ్మి షన్లు జరిగాయి. ప్రైవేట్ పాఠశాలల నుంచి అధిక సంఖ్యలో చేరారు.

జిల్లాలో చల్వాయి పాఠశాల ప్రతిభ

ప్రైవేట్ విద్యార్థులకంటే దీటైన ఫలితాలు చల్వాయి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాధిస్తూ అబ్బురప రిచారు. 2024–25 సంవత్సరంలో చల్వాయి పాఠ శాలలో పదో తరగతి చదివిన విద్యార్థిని దూడల కారుణ్య ములుగు జిల్లాలో టాపర్‌గా నిలిచి, బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికై ంది. గోవిందరావు పేట మండలం నుంచి నలుగురు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికవడం విశేషం. ఉచిత నిర్బంధ విద్యతో పాటు అర్హులైన అనుభవం ఉన్న ఉపాధ్యాయులు చేసే బోధన పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయి.

సౌకర్యాలు బాగున్నాయి..



8వ తరగతి వరకు ప్రైవేట్ స్కూల్‌లో చదివాను. అక్కడ వారు చెప్పింది సరిగా అర్థమయ్యేది కాదు. ఈ సంవత్సరం పస్రాలోని ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగ తిలో చేరాను. చదువుతో పాటు, సౌకర్యా లు కూడా బాగున్నాయి. ఉపాధ్యాయులు తమపై శ్రద్ధ కనబరుస్తున్నారు.

– మేరుగు సాత్విక, పస్రా హైస్కూల్

అడ్మిషన్లు పెరిగాయి



ప్రభుత్వ పాఠశాల ల్లో పిల్లలను చేర్పిం చేందుకు తల్లిదండ్రు లు ఉత్సాహం చూపి స్తున్నారు. ప్రైవేట్‌కు దీటుగా సౌకర్యాలు కల్పిస్తున్నాం. నాణ్యమైన విద్యను అందిస్తు న్నాం. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతుంది. గోవిందరావుపేట మండ లంలో ఈ సంవత్సరం 343 మంది విద్యా ర్థులు అడ్మిషన్లు తీసుకున్నారు.

– దురిశెట్టి చంద్రకళ, డీఈఓ.

గుండెపోటుతో ఎల్ఐసీ ఏజెంట్ మృతి



కుమారస్వామి (ఫైల్)

పరకాల : కొత్తపల్లిగోరి మండల కేంద్రానికి చెందిన కుమారస్వామి(44) పరకాల పట్టణంలో నివాసం ఉంటూ ఎల్ఐసీ ఏజెంట్‌గా పనిచేస్తూ సోమ వారం గుండెపోటుతో మృ తిచెందారు. చాతినొప్పితో బాధపడుతున్న అతడిని.. కుటుంబ సభ్యులు పరకాలలోని ఓ ప్రైవేట్ ఆస్ప త్రికి తరలించగా అప్పటికే మృతిచెందారు. మృతదే హాన్ని స్వగ్రామమైన కొత్తపల్లిగోరికి తరలిం చారు. సౌమ్యుడిగా పేరున్న కుమారస్వామి మృ తితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

వైద్యసిబ్బంది నిర్లక్ష్యంతోనే మృతి

- మృతురాలి కుటుంబ సభ్యుల ఆరోపణ

చిట్యాల: వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతోనే పసునూటి సరోజన (60) మృతి చెందిందాని మృతురాలి కు టుంబ సభ్యులు ఆరోపించారు. మృతురాలి కుటుం బ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కమలా పూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన పసు నూటి సరోజన (60) టేకుమట్ల మండలంలోని రా మకృష్ణాపూర్‌లో నివాసం ఉంటున్న కుమారుడి ఇం టికి వచ్చింది. ఆదివారం రాత్రి అస్వస్థతకు గురి కా వడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. అంబులెన్స్ డ్రైవర్ బాధితురాలి ఇం టికి చాలా దూరంలో వాహనం నిలిపాడు. దీంతో కుటుంబ సభ్యులు సరోజనను ప్రైవేట్ వాహనంలో అంబులెన్స్ వద్దకు తీసుకోని వచ్చి చిట్యాల సివిల్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి సిబ్బంది చికిత్స అందిస్తుండగా మృతి చెందింది. కాగా, ఆ స్పత్రిలో వైద్య సిబ్బంది ఆలస్యం చేయడంతోనే సరోజన మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తు న్నారు. మృతురాలి కుమారుడు కుమారస్వామి తన తల్లి మృతికి కారణమైన అంబులెన్స్ సిబ్బంది, ఆస్పత్రి వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అతడి ఫిర్యాదు మేరకు విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

గణపురం: మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువు వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్య మైంది. వివరాలు ఇలా ఉన్నాయి.. సోమవారం కట్టపై వెళ్తున్న వ్యక్తులకు దుర్వాసన రావడంతో గమనించి చూడగా చెరువులోకి దిగే మెట్ల సమీపం లోని చెట్లపొదల్లో దాదాపు 35 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి మృతదేహం కనిపించింది. దీం తో పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి ఎస్సై రేఖ అశోక్ వెళ్లి మృతదేహాన్ని బయటకు తీయించారు. సుమారుగా రెండు మూడు రోజుల క్రితం చనిపోయి ఉండొచ్చని, మృ తుడి వివరాలు తెలియలేదని హత్యన లేదా ఆత్మహ త్యన అనే కోణంపై విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

'మహాధర్నాకు ఉద్యమకారులు తరలిరావాలి'

శాయంపేట : తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హైదరాబాద్ లోని గన్‌పార్క్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన మహా ధర్నాకు మండలంలోని ఉద్యమకారులు తరలిరావాలని ఆ ఫోరం హను మకొండ జిల్లా అధ్యక్షుడు గణేశ్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారు లను గుర్తించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల స్థలం, గుర్తింపు కార్డు, ఉచిత బస్సు, రైలు ప్రయాణం కల్పించాలని డిమాండ్ చేశారు. రూ.10వేల కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు తదితర డిమాండ్ల సాధనకు మహా ధర్నా చేపట్టను న్నట్లు పేర్కొన్నారు. ఉద్యమకారులు, కవులు, కళాకారులు, వివిధ సంఘాల నాయకులు, అన్ని పార్టీల మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని సంఘీభావం తెలుపాలని కోరారు.